# 4 held for harassing girl students

CITY BUREAU
Hyderabad

The Ghatkesar police arrested four persons, who were allegedly harassing girl students of a private college by sending abusive and vulgar messages.

According to the police, the arrested persons have been identified as Choppara Laxmi Ganesh (19) and Meda Pradeep (19), of Guntur; and Balam Sathish (20) and Chavala Durga Prasad (19) of Vijayawada.

Rachakonda Police Commissioner DS Chauhan said the four persons collected the phone numbers of the girls, who are students of a college at Ghatkesar, and added their numbers to different WhatsApp groups. The phone numbers were obtained from the girl students' Facebook and Instagram profiles, the police said in an official statement here on Saturday.

"Ganesh and his three friends used to regularly send abusive and vulgar messages to the girl students. Based on a complaint filed, a case was booked and all four were arrested," Chauhan said.

# FOUR HELD FOR CYBERSTALKING VBIT STUDENTS

**DC CORRESPONDENT**
HYDERABAD, JAN. 7

Rachakonda special team and IT cell police arrested four persons for cyberstalking and threatening BTech students of VBIT College, Ghatkesar, on Saturday. Collage warden Danda Hemanth Reddy had had lodged a complaint with teh Ghatkesar police January 4.Police said the accused were Choppara Laxmi Ganesh, Meda Pradeep alias Pethuru, both from Guntur district, and Vijayawada natives Balam Sathish and Chavala Durga Prasad.

Quoting from the complaint, police said the girl students had received abusive calls and messages on November 9 last from unknown numbers on their WhatsApp and Instagram accounts. The accused then started demanding that the girls meet them. When they refused, the accused threatened to post morphed pictures of the accused on social media. Commissioner D.S. Chahuan said Ganesh had secured the details of the students from Instagram and WhatsApp and shared them with other accused Ganesh created Whats app groups and transmitted abusive language.

# అమ్మాయిల నంబర్లతో

# వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ గ్రూప్

## డీపీలను మార్ఫింగ్ చేసి వేధింపులు

- అసభ్యకరంగా పోస్టులు పెడుతూ బ్లాక్ మెయిల్
- వీబీఐటీ స్టూడెంట్లను వేధించిన కేసులో నలుగురి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్, పక్కన నిందితులు

**హైదరాబాద్, వెలుగు:**

మార్ఫింగ్ ఫొటోలతో వీబీఐటీ ఇంజినీరింగ్ కాలేజ్ విద్యార్థినులను వేధించిన నలుగురు పోకిరీలను రాచకొండ పోలీసులు శనివారం అరెస్ట్ చేశారు. వారి నుంచి సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని, అందులోని డేటాను రికవరీ చేశారు. కోర్టులో ప్రొడ్యూస్ చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. ఈ గ్యాంగ్ వివరాలను శనివారం రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వెల్లడించారు. ఏపీలోని గుంటూరు జిల్లా కొర్రెపాడుకు చెందిన చొప్పర లక్ష్మీ గణేశ్(19), మేద ప్రదీప్(19) ఇద్దరూ క్లాస్‌మేట్స్. ఇంటర్ వరకు చదివారు. గణేశ్ తాడేపల్లిలోని ఓ హోటల్‌లో వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. అక్కడే స్థానిక అంజిరెడ్డికాలనీకి చెందిన బాలం సతీశ్(20), అతని సోదరుడు చవల దుర్గాప్రసాద్(19)తో పరిచయం ఏర్పడింది. కాగా గణేశ్ ఇన్‌స్టా, వాట్సాప్‌లో యువతుల ఫోన్ నంబర్లు సేకరించేవాడు. వీటిని ఈ నలుగురు షేర్ చేసుకునేవారు. తర్వాత ఆ నంబర్లకు కాల్, మెసేజ్‌లు చేసి వేధించేవారు.

**వీడియో కాల్స్, అసభ్యకర ఫొటోలు..**

వాట్సాప్‌లోని అమ్మాయిల డీపీలను సేకరించడం అలవాటుగా మార్చుకున్నారు. ఆ ఫొటోలను మార్ఫింగ్ చేసి బెదిరింపులకు పాల్పడేవారు. వారి పర్సనల్ డేటాను హ్యాక్ చేసి బ్లాక్ మెయిల్ చేసేవారు. అమ్మాయిల నంబర్లను వాట్సాప్‌లో పలు గ్రూపుల్లో యాడ్ చేసేవారు. ఇలాగే వీబీఐటీ కాలేజ్‌కి చెందిన ఓ యువతిని పరిచయం చేసుకుని, ఆమె ఫొటోను మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేశారు. ఆమె ఫ్రెండ్స్‌తో పాటు కాలేజ్ స్టూడెంట్ల నంబర్లను కలెక్ట్ చేశారు. వారు క్రియేట్ చేసిన వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ గ్రూప్స్‌లో యాడ్ చేసి.. వీడియో కాల్స్, అసభ్యకర ఫొటోలు పెడుతూ వేధించారు. దీంతో విద్యార్థినులు కాలేజ్ వార్డెన్‌కు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఘట్‌కేసర్ పోలీసులు కేసు ఫైల్ చేసి దర్యాప్తు చేశారు. సైబర్ క్రైమ్ పోలీసులతో కలిసి ఆ నలుగురు నిందితులను విజయవాడలో అరెస్ట్ చేశారు. సిటీకి తీసుకొచ్చి రిమాండ్‌కు తరలించారు.

# ఇంటర్ ఫెయిల్ 'హ్యాకర్'

## సరదా కోసం అమ్మాయిలకు వేధింపులు

- క్షణాల్లో ఫోన్లను హ్యాక్ చేయటంలో దిట్ట
- వాట్సాప్ గ్రూప్‌లలో అసభ్యకర ఫొటోలు
- వీబీఐటీ కాలేజీ ఘటనలో నలుగురి అరెస్టు
- రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ వెల్లడి



సాక్షి, సిటీబ్యూరో: ఇంటర్మీడియట్‌లో ఫెయిల్ కానీ హ్యాకింగ్ దిట్ట. క్షణాల్లో ఫోన్లను వశం చేసుకోవటంలో నేర్పరి. కానీ సరదా కోసం ఆన్‌లైన్‌లో అమ్మాయిలను వేధించి కటకటాల పాలయ్యాడు. తనతో పాటు మరో ముగ్గుర్ని కేసులోకి లాగేశాడు. ఘట్‌కేసర్‌లోని వీబీఐటీ కాలేజీలోని పదుల సంఖ్యలో అమ్మాయిలను ఆన్‌లైన్‌లో వేధించిన నలుగురు నిందితులను ఘట్‌కేసర్ పోలీసులు పట్టుకున్నారు. రాచకొండ పోలీసు కమిషనర్ దేవేంద్రసింగ్ చౌహాన్ శనివారం వివరాలు వెల్లడించారు.

- గుంటూరు జిల్లా, కొర్రపాడు గ్రామానికి చెందిన చొప్పార లక్ష్మీ గణేష్, మేడ ప్రదీప్ ఇద్దరూ క్లాస్‌మేట్స్. తరుచు ఫోన్లలో మాట్లాడుకుంటారు. ప్రస్తుతం గణేష్ విజయవాడలోని కృష్ణలంకలో ఉంటూ వెయిటర్‌గా పనిచేస్తున్నాడు. తాడేపల్లిలోని అంజిరెడ్డి కాలనీకి చెందిన బాలం సతీష్ విజయవాడలోని ఈట్ ఫుడ్ కోర్ట్‌లో చెఫ్‌గా పనిచేస్తున్నాడు. విజయవాడకు చెందిన చావాల దుర్గా ప్రసాద్ సోదరుడు కూడా ఈ ౩ ఫుడ్‌కోర్ట్‌లో పనిచేశాడు. దీంతో దుర్గా ప్రసాద్‌కు సతీష్‌తో పరిచయం ఏర్పడింది.
- హ్యాకింగ్‌పై పరిజ్ఞానం ఉన్న గణేష్ గతేడాది నవంబర్ 9న యాదృచ్ఛికంగా వాట్సాప్, ఇన్‌స్టాగామ్‌లను బ్రౌజింగ్ చేస్తుండగా.. ఓ అమ్మాయి ప్రొఫైల్ కనిపించింది. వెంటనే ఆమె ఫోన్‌ను హ్యాక్ చేసి అందులోని కాంటాక్ట్ లిస్ట్‌లోని ఫోన్ నంబర్లను సంగ్రహించాడు. ఆయా ఫోన్ నంబర్లను ప్రదీప్, సతీష్, దుర్గా ప్రసాద్‌లకు పంపించాడు. వీరంతా అమ్మాయి ఫోన్ నంబర్లతో హ్యాకింగ్ స్కామ్, ఎంటర్ ది డ్రాగన్, ఎక్స్‌ఎక్స్‌ఎక్స్ తేజా రౌడీ, కింగ్ ఈజ్ బ్యాక్... పేర్లతో నాలుగు వాట్సాప్ గ్రూప్‌లను సృష్టించారు.

---

- ఆయా గ్రూప్‌లలో అసభ్యకర చిత్రాలు, సందేశాలను పోస్ట్ చేస్తూ వేధించేవారు. వారు తెలిపిన ప్రాంతానికి రావాలని లేకపోతే అసభ్యకర ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తామని బెదిరించారు. దీంతో భయపడిన బాధితులు నిందితుల ఫోన్ నంబర్లను బ్లాక్ చేశారు. దీంతో నిందితులు ఇతర ఫోన్ నంబర్ల నుంచి కాల్స్ చేసి మళ్లీ బెదిరించడం మొదలుపెట్టారు. దీంతో కాలేజీ వార్డెన్ దండ హేమంత్ రెడ్డికి సమాచారం ఇవ్వడంతో ఆయన ఈనెల 4న ఘట్‌కేసర్ ఠాణాలో ఫిర్యాదు చేశారు. సాంకేతిక ఆధారాలను సేకరించిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్టు చేశారు. నిందితుల నుంచి నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.